హైదరాబాద్ వాతావరణ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 28-09-2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశవ్యాప్తంగా 97 వేల 500 కొత్త 4G మొబైల్ టవర్లను ఒడిశాలోని ఝార్సుగూడ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు.
2. తమిళనాడులోని కరూర్ జిల్లాలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి సంఖ్య 36 కి పెరిగింది.
3. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి భారత్ ఉగ్రవాద సవాలును ఎదుర్కొంటోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు.
4. ఆసియా కప్ 2025 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఈరోజు దుబాయ్‌లో జరిగే ఫైనల్ మ్యాచ్ లో భారత్, పాకిస్తాన్ లు తలపడతాయి.

---------------------------

**REV. EVE. PM ODISHA VISIT**

దేశవ్యాప్తంగా 97 వేల 500 కొత్త 4G మొబైల్ టవర్లను ఒడిశాలోని ఝార్సుగూడలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. వీటిలో పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో కూడిన 92 వేల 600 టవర్లు ఉన్నాయి. సుమారు 37 వేల కోట్ల రూపాయల వ్యయంతో BSNL ఏర్పాటు చేసిన టవర్లు 30,000 అదనపు గ్రామాలకు హై-స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తాయని భావిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ.. BSNL స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 4G నెట్‌వర్క్ ఇప్పుడు దేశం - తన సొంత టెలికాం నెట్‌వర్క్ లను నిర్మించుకోగల కొన్ని దేశాలలో ఒకటిగా నిలిచిందని అన్నారు.

**BYTE PM MODI**

2014 నుండి ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను గురించి చెబుతూ... 2017లో GST ప్రవేశపెట్టిన తర్వాత, పౌరులపై పన్ను భారం తగ్గిందని అన్నారు.

**BYTE PM MODI – GST**

బర్హంపూర్ నుండి సూరత్ వరకు ప్రయాణించే అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ ను ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఒడిశా సామర్థ్యాన్ని ప్రశంసిస్తూ మోదీ... ఇటీవల రెండు సెమీకండక్టర్ యూనిట్లు, సెమీకండక్టర్ పార్క్ కోసం ప్రణాళికలు ఆమోదించడం రాష్ట్ర పారిశ్రామిక వృద్ధిలో గణనీయమైన పురోగతిని సూచిస్తుందని అన్నారు.

**NSD**

---------------------

**FUR. REV. NT. KARUR-STAMPEDE**

తమిళనాడులోని కరూర్ జిల్లాలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి సంఖ్య 36 కి పెరిగింది. వివిధ ఆసుపత్రులలో 50 మందికి పైగా చికిత్స పొందుతున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే. స్టాలిన్ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు, మరణించిన వారి కుటుంబాలకు పది లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మాజీ న్యాయమూర్తి అరుణా జదీసన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్‌ను నియమించినట్లు ప్రకటించారు. ఐసియులో చికిత్స పొందుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయలు ఇస్తారు. ఆసుపత్రులలో చేరిన వారికి మెరుగైన వైద్యం అందించాలని తిరుచ్చి, సేలం, దిండిగల్‌కు చెందిన జిల్లా కలెక్టర్లు, వైద్యులను కోరినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. తొక్కిసలాటలో బాధిత ప్రజలకు కరూర్‌లోని అన్ని ఆసుపత్రులు చికిత్స అందిస్తున్నాయి. ఈ సంఘటన పట్ల నటుడు విజయ్ - తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సంఘటనలో అమాయకులు మరణించారనే వార్త హృదయాన్ని కదిలించిందని నటుడు రజనీకాంత్ అన్నారు. ప్రతిపక్ష నాయకుడు ఇ. పళనిసామి మృతుల కుటుంబాలకు సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం నుండి నివేదిక కోరింది.

**NSD**

---------------------

## REV. PREZ& VICE PREZ KARUR STAMPEDE

ఈ తొక్కిసలాట సంఘటనలో ప్రాణనష్టం సంభవించడం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు రాష్ట్రపతి ముర్ము తన సంతాపాన్ని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ విషాద సంఘటన చెప్పలేని బాధను కలిగించిందని ఉప రాష్ట్రపతి సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. తమ ప్రియమైన వారిని కోల్పోయి దుఃఖిస్తున్న తల్లిదండ్రులకు ఆయన తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**NSD**

----------------------

## PM-KARUR STAMPEDE

తమిళనాడులోని కరూర్‌లో జరిగిన రాజకీయ ర్యాలీలో జరిగిన దురదృష్టకర సంఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు సామాజిక మాధ్యమ పోస్టులో మోదీ తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

**NSD**

----------------------

## HOME MINISTRY-KARUR STAMPEDE

కరూర్‌లో తొక్కిసలాట సంఘటన ఏ పరిస్థితులలో జరిగిందో వివరించాలని, విషాదం తరువాత చేపట్టిన సహాయ, రక్షణ చర్యల గురించి వివరాలను అందించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

**NSD**

----------------------

## JAISHANKAR UNGA

ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రబిందువుగా ఉన్న దేశానికి, భారత్ - పొరుగు దేశంగా ఉందని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఉగ్రవాద సవాలును ఎదుర్కొంటోందని విదేశాంగ మంత్రి

డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. ఐక్యరాజ్యసమితి సర్వ సభ్య సమావేశం 80వ సంచిక సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ జైశంకర్... దశాబ్దాలుగా, ప్రధాన అంతర్జాతీయ ఉగ్రవాద దాడులు ఆ ఒక్క దేశమే జరుపుతుందని చెప్పారు. ఈ సంవత్సరం ఏప్రిల్‌లో పహల్గామ్‌లో అమాయక పర్యాటకుల హత్యను ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. ఉగ్రవాదం నుండి తన ప్రజలను రక్షించే హక్కును భారత్ ఉపయోగించుకుందని, నేరస్థులను అంతమొందించండతో న్యాయం గెలిచిందని అన్నారు.

**S/B JAISHANKAR**

**NSD**

----------------------

**VICE PRESIDENT-BIHAR**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు బీహార్‌లో పర్యటిస్తారు. పాట్నాలో జరిగే ఉన్మేషా అంతర్జాతీయ సాహిత్య ఉత్సవం మూడవ ఎడిషన్ ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఉపరాష్ట్రపతి ముజఫర్‌పూర్‌లోని కాత్రాలోని చాముండా దేవి మందిరాన్ని కూడా సందర్శిస్తారు.

**NSD**

----------------------

**IMD-WEATHER**

గుజరాత్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్రలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. మధ్యప్రదేశ్, విదర్భ, పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్, జార్ఖండ్ అండమాన్ నికోబార్ దీవులలో వచ్చే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది. కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరిలలో కూడా రాబోయే రెండు రోజుల్లో ఇటువంటి పరిస్థితులే ఉంటాయని ఆ శాఖ పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, తూర్పు రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లలో 2-3 రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

----------------------

**HYDERABAD RAIN**

నిరంతరాయంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల హైదరాబాదులో మూసీ నది ఉపొంగడంతో అనేక ప్రాంతాల్లో వరద పరిస్థితి నెలకొంది. వరద కారణంగా కులుసుంపుర, చాదర్ ఘాట్, మూసారంబాగ్ రోడ్లను మూసివేసారు. గౌలిగూడలోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ కూడా నీటిలో మునిగిపోవడంతో వందలాది మంది ప్రయాణికులకు ఇబ్బంది కలిగింది. దసరా పండుగ నిమిత్తం తమ స్వస్థలాలకు వెళ్లేందుకు వచ్చిన ప్రయాణికులు ఇబ్బంది ఎదుర్కొన్నారు. 100 అడుగుల రోడ్డు చాదర్ ఘాట్ పే బ్రిడ్జ్, మూసారాంబాగ్ వంతనలను పూర్తిగా మూసివేశారు. వాహనాలను దారి మళ్ళించారు.

**DESK**

---------------------

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ రోజు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 126వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

----------------------

**REV. ASIA CUP CRICKET**

ఆసియా కప్ 2025 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఈరోజు దుబాయ్‌లో జరిగే ఫైనల్ మ్యాచ్ లో భారత్, పాకిస్తాన్ లు తలపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. 41 సంవత్సరాలలో జరిగిన 17 ఎడిషన్‌ల ఆసియా కప్ చరిత్రలో – భారత్, పాకిస్తాన్ లు ఫైనల్ లో తలపడడం ఇదే తొలిసారి.

**NSD**

---------------------

**GAURAV::RZ EP-I**
**27.9.25**
**REV. EVE. PM ODISHA VISIT**

Prime Minister Narendra Modi launched over 97,500 new 4G mobile towers across India, including 92,600 towers equipped with fully indigenous technology, as part of a major push to expand digital infrastructure. The towers installed by BSNL at a cost of approximately 37,000 crore rupees are expected to bring high-speed internet to 30,000 additional villages. While announcing the rollout during his day-long visit to **Jharsuguda,** Odisha, Prime Minister Modi said that India had missed the bus on 2G, 3G, and 4G technologies. He further said that BSNL's indigenously developed 4G network now places India among the few nations capable of building and supporting its own telecom networks. In his address to the public, Mr. Modi emphasized the government's reform since 2014. He said that following the introduction of GST in 2017, tax burden has significantly reduced from the citizens.

Prime Minister Modi also flagged off Amrit Bharat Express between Odisha's Berhampur and Udhna at Surat in Gujarat, and announced major upgrade for two medical colleges, that is MKCG Medical College in Berhampur and VIMSAR in Burla-Sambalpur, transforming them into world-class super-speciality hospitals.

Highlighting Odisha's potential, Mr. Modi said recent approval for two semiconductor units and plans for a semiconductor park marked a significant leap in the state's industrial growth. This decade will be prosperous for Odisha, he added, crediting the state's progress to the double-engine government of centre and state.

Odisha Chief Minister Mohan Charan Manjhi, present at the event, hailed Prime Minister Modi as the world's most popular leader and a source of inspiration for the state's 4.5 crore residents.

**<><><>**

**CB/ ALOK CHANDRA BARIK/ JHARSUGUDA/MAIL/ 1937 HRS.**

**SHUKLA MP-I**
**28.09.2025**
**VICE PRESIDENT-BIHAR**

Vice President CP Radhakrishnan will be on a day-long visit to Bihar

today. He will grace the valedictory session of the third edition of Unmesha International Literature Festival in Patna as the Chief Guest. The Vice President will also visit Chamunda Devi Mandir at Katra, Muzaffarpur.

**CB/NET/0426**

**SHUKLA** **MP-I**
**28.09.2025**
**JAISHANKAR UNGA**

External Affairs Minister Dr S Jaishankar has stated that India has a neighbour that is an epicentre of global terrorism and it has confronted the challenge of terrorism since independence. In his address at the general debate of the 80th session of the UN General Assembly, Dr Jaishankar underlined that for decades now, major international terrorist attacks are traced back to that one country. He further stated that UN's designated lists of terrorists are replete with its nationals. He gave the example of the murder of innocent tourists in Pahalgam in April this year. He said India exercised its right to defend its people against terrorism and brought its organizers and perpetrators to justice.

The External Affairs Minister said that it is essential that there is much deeper international cooperation because terrorism is a shared threat.

Dr Jaishankar also stated that an objective report card will show that the UN is in a state of crisis. He said resistance to reform has been central to the erosion of UN's credibility. He called for expansion of both permanent and non-permanent membership of the Council. He said that a reformed Council must be truly representative and India stands ready to assume greater responsibilities.

Dr Jaishankar said the world is now seeing tariff volatility and uncertain market access. He emphasised that de-risking is a growing compulsion now, whether from limited sources of supply or over-dependence on a particular market.

He pointed out that energy and food security have been the first casualties of conflict and disruption, especially since 2022. He said better-off societies insulated themselves by having the first call and resource-stressed ones scrambled to survive, only to hear sanctimonious lectures.

Dr Jaishankar said India will always maintain its freedom of choice

and will always be a voice of the Global South. He said that the nation remains determined to protect its people and secure their interests at home and abroad. He highlighted the three key concepts of 'Atmanirbharta' or self-reliance, 'Atmaraksha' or securing oneself and 'Atmavishwas' or self-confidence that guide India's approach in the contemporary world.

**CB/SUPARNA/MAIL/0343**

**JEETENDRA::KR NP-I**
**27.09.2025**
**FUR. REV. NT. KARUR-STAMPEDE**

The death toll in the political rally stampede has risen to 36. More than 50 are under treatment at various hospitals. Tamilnadu Chief Minister MK.Stalin has announced Rs. ten lakh ex gratia for the families of those who died in the stampede at Karur today. The Chief Minister met his cabinet, expressed condolences to the bereaved families and announced that a one member commission led by former Justice Aruna Jadeesan has been appointed by the State Government to inquire into the incident. Those who are under treatment at the ICU will be given Rs. One lakh from the Chief Minister's relief fund. The Chief Minister said that District Collectors and doctors from Trichy, Salem and Dindigul have been asked to attend to the needs of those admitted in the hospitals. All the hospitals in Karur are treating the people who were affected during the stampede. Chief Minister Stalin is said to be visiting Karur tonight. Actor Vijay has expressed deep shock and expressed deepest condolences to the family of the bereaved. In a statement on twitter, the actor politician said that he is in unbearable and indescribable pain and sorrow. Actor Rajinikanth also said that the news of the loss of innocent lives in the incident shakes the heart and caused immense grief Already State Opposition leader E.Palanisamy is at Karur to ascertain the details. He has expressed his condolences to the bereaved families. The Centre has asked for a report by the State Government on the issue today. The road show by the Tamilaga Vetri Kazhagam by Actor Vijay which began in the evening around three went on for more than three hours with people of all ages rushing to have a glimpse of the actor. The public and the workers of the Tamilaga Vetri Kazhagam swarmed around the vehicle when the incident happened. Doctors from nearby districts have been called in to assist the hospitals at

Karur. Police have been called in to maintain peace and calm amidst chaotic scenes at different hospitals where people are admitted in critical condition.

**<>JOY/CHENNAI/MAIL/ 0052HRS.**

**JEETENDRA: KR NP-I**
**27.09.2025**
**HOME MINISTRY-KARUR STAMPEDE**

The Union Home Ministry has directed the Tamil Nadu government to explain under what circumstances the stampede incident in Karur took place and also provide details about the relief and rescue measures undertaken following the tragedy. At least 36 people lost their lives after a stampede broke out when a massive crowd gathered to hear actor-turned-politician Vijay speak at the TVK rally today. Authorities have launched an investigation to identify lapses in planning and management that may have contributed to the deadly stampede.

**IANS/0027HRS**

**JEETENDRA: KR NP-I**
**27.09.2025**
**REV. PREZ& VICE PREZ KARUR STAMPEDE**

President Droupadi Murmu and Vice President C P Radhakrishnan have expressed their anguish at the tragic loss of lives in a stampede-like incident in Karur district of Tamil Nadu. In a social media post, President Murmu offered condolences to the bereaved family members and extended her prayers for the early recovery of the injured. In a social media post, the Vice President said that the tragic incident at the public gathering in Karur has caused unspeakable pain. He also extended his condolences to the grieving parents who have lost their loved ones and wished the speedy and complete recovery of those injured.

**<><>RISHU/SUPARNA/VISHNU/2338HRS**

**JEETENDRA:KR NP-I**
**27.09.2025**
**PM-KARUR STAMPEDE**

Prime Minister Narendra Modi expressed grief over the unfortunate incident

during a political rally in Karur, Tamil Nadu today. In a social media post, Mr Modi expressed his condolences to the families who lost their loved ones and wished them strength in this difficult time. He also prayed for the speedy recovery of those injured.

**SAKLEN/2148HRS**

**GAURAV** **EP-I**
**27.09.2025**
**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has issued a red color warning for heavy to very rainfall over Gujarat, Konkan, Goa, and Madhya Maharashtra tomorrow. The Met Department predicted heavy rainfall conditions over Madhya Pradesh, Vidarbha, West Bengal, Sikkim, Bihar, Jharkhand Andaman and Nicobar Islands, during next two to three days. Similar conditions are expected over South Interior Karnataka, Tamil Nadu and Puducherry during the next two days. The IMD also estimated thunderstorms accompanied by lightning and gusty winds over Arunachal Pradesh, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura, East Rajasthan and Uttar Pradesh during 3-4 days.

**ISHANI/SAKLEN/2016 HRS**

**SHUKLA** **MP-II**
**28.09.2025**
**REV. ASIA CUP CRICKET**

In Cricket, arch-rivals India and Pakistan will face off in the Asia Cup final in Dubai today. The match will start at 8 PM IST. This will be the first India vs Pakistan final in Asia Cup history, across 17 editions and 41 years. India, the most successful side in the competition with eight titles, arrive as defending champions after their 2023 ODI triumph. More from our correspondent:

**Vinod Kumar, Dubai, mail/CB/NET/0517**